www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
గురువారం | 12 | మార్చి | 2026 పేజీలు : 8

## నేడు ప్రజా ప్రతినిధులకు శిక్షణా తరగతులు

-హాజరుకానున్న ఉప ముఖ్యమంత్రి భట్టి,
ఇంచార్జి మంత్రి వాకాటి , మంత్రులు పొంగులేటి, తుమ్మల

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఖమ్మంజిల్లాలోని స్థానిక ప్రజాప్రతినిధులకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నారు. గురువారం ఖమ్మంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, మున్సిపాలిటీ ఛైర్మన్లు, వార్డు కౌన్సిలర్లకు శిక్షణ తరగతులను న్విహించనున్నారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, జిల్లా ఇంచార్జి మంత్రి వాకాటి శ్రీహరి, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లు హాజరుకానున్నారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, మున్సిపాలిటీ ఛైర్మన్లు, వార్డు కౌన్సిలర్లకు శిక్షణ అందించనున్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పట్ల అవగాహన కల్పించనున్నారు.

# పేదలు ఆత్మ గౌరవంతో బతకాలి







-వెలుగుమట్లలో మోడల్ కాలనీ నిర్మిస్తాం
-ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం
-311 మందికి స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు
-పట్టాల పంపిణీలో ఉప ముఖ్యమంత్రి భట్టి, మంత్రులు పొంగులేటి, తుమ్మల

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** పేదలు ఆత్మ గౌరవంతో బ్రతకాలన్నదే ఇందిరమ్మ రాజ్యం ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క తెలిపారు. వెలుగు మట్లలోని మోడల్ కాలనీని నిర్మిస్తామని ఆయన తెలిపారు. బుధవారం ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వెలుగు మట్ల భూదాన్ బాధితుల్లో అర్హులైన 311మందికి ఇండ్ల స్థలం, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాలను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చేతుల మీదుగా పంపిణీ చేసి లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు పేదలు ఆత్మగౌరవంతో బ్రతికేలా దేశ చరిత్రలోనే ఒకే సారి 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడంతో పాటు వాటి నిర్మాణానికి రూ. 22,500 కోట్లు బడ్జెట్‌లో కేటాయించడం

మిగతా 2లో..

## ఇలా చేయాలంటే అలా కూల్చాలా..!?


(ఫైల్)

-సర్కార్ ఏమి సాధించినట్లు ....?
-వెలుగుమట్లలో పట్టాల పంపిణీపై భిన్న స్వరాలు
-ఆర్థికంగా నష్టపోయిన పేదలు

**ప్రజాపక్షం/ ఖమ్మం :** ఇలా చేయాలంటే అలా కూల్చాలా ఇంత కంటే మార్గం లేదా అన్న చర్చ ఇప్పుడు విస్తృతంగా సాగుతుంది. బాధితులు ఏమి కోరారో సర్కార్ అదే చేసింది కాకపోతే కాస్త అటు జరిపింది అంతే. అటు జరపడానికి ప్రభుత్వం ఇంత బదానం కావాల్సిన అవసరం లేదన్న వాదన బలంగా వినపడుతుంది. ఖమ్మం వెలుగుమట్ల రెవెన్యూలోని భూదాన్ భూముల్లో దాదాపు 700లకు పైగా కుటుంబాలు నివాసాలు ఏర్పాటు చేసుకుని పదేళ్లుగా జీవిస్తున్నాయి. గత నెల 24న వేలాది మంది పోలీసులు మోహరించి యంత్రాలతో 10 నుంచి 11 ఇండ్లను

మిగతా 2లో..

## వ్యాపారులకు కష్టకాలం..!



-తరలివస్తున్న కార్పొరేట్ మాల్స్
-కుదేలవుతున్న కిరాణా వ్యాపారులు
-వెలబోతున్న మెడికల్ షాపులు, ఎలక్ట్రికల్‌షాపులు, వస్త్ర దుకాణాలు
-ఇబ్బందుల్లో వ్యాపారులు
-ఉపాధి కోల్పోతున్న గుమస్తాలు

**ప్రజాపక్షం/వైరాః** కార్పొరేట్ మాల్స్ ఏర్పాటుతో చిన్న చిన్న పట్టణాల్లో మండల కేంద్రాల్లో వ్యాపారం చిన్న పోతుంది. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా ఒకవైపు కార్పొరేట్ సంస్థల్లో మరోవైపు వీకమర్స్ ఈ కామర్స్ వ్యాపారం ఆన్‌లైన్ షాపింగ్ ఇప్పుడు వ్యాపారుల జీవితాలపై గుదిబండల మారాయి. ఒకప్పుడు నగరాలు పెద్ద పెద్ద పట్టణాలకే పరిమితమైన కార్పొరేట్ కంపెనీలు యొక్క మాల్స్ ఇప్పుడు మండల కేంద్రాల్లో వారి ఔట్‌లెట్లు తెరిసాయి. ఈ కామర్స్ ఏవలు మారుమూల ప్రాంతాలకు చేరువయ్యాయి. మాల్స్ ఏర్పాటు ఈ కామర్స్ ప్రభావం స్థానిక వ్యాపారాలపై కనిపిస్తుంది. కార్పొరేట్ ఈ కామర్స్ సంస్థలు రకరకాల ఆఫర్లతో ప్రజలను ఆకర్షిస్తున్నాయి. ఆన్‌లైన్ ఆర్డర్ చేస్తే చాలు కార్పొరేట్ సంస్థలు డోర్ డెలివరీ చేస్తున్నాయి.

మిగతా 2లో..

# పేదలు ఆత్మ గౌరవంతో బతకాలి



**(మొదటిపేజీ తరువాయి)**

జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి సంబంధించి వారం వారం లబ్దిదారులకు నిధులు మంజూరు చేస్తున్నామన్నారు. వెలుగుమట్లలోని భూదాన్ భూముల్లో కొంత మంది ముఠాగా ఏర్పడి పేదలకు మాయ మాటలు చెప్పి దోపిడీకి పాల్పడ్డారని భట్టి తెలిపారు. వెలుగుమట్ల బాధితుల్లో అర్హులైన వారిని గుర్తించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. కొంత మంది ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేసినా ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో న్యాయం చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. అందులో భాగంగా 311 మంది లబ్దిదారులకు వెలుగుమట్ల భూదాన్ భూముల్లోనే 75 గజాల స్థలం కేటాయించడంతో పాటు ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు మంజూరు చేస్తున్నామన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మరో 101 మంది స్థలాలు ఉన్న లబ్దిదారులకు ఐదు లక్షల చొప్పున ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామన్నారు. మొత్తం 412 మందికి లబ్ది చేకూర్చామన్నారు. వెలుగుమట్ల భూదాన్ భూముల్లో ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి మోడల్ కాలనీగా తీర్చిదిద్దుతామని తెలిపారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో పాఠశాల నిర్మాణంతో పాటు విద్యుత్ సౌకర్యం, త్రాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. పేదల నుంచి దోచుకున్న సొమ్మును వసూలు చేసి బాధితులకు అందజేస్తామని తెలిపారు. తర తమ బేధం లేకుండా రాజకీయాలకు అతీతంగా లబ్దిదారులను ఎంపిక చేశామన్నారు. ఇంకా ఎవరైనా అర్హులు ఉంటే వారికి కూడా న్యాయం చేస్తామని తెలిపారు. అర్హులను గుర్తించేందుకు కృషి చేసిన అధికార యంత్రాంగాన్ని అభినందించారు.

**ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం : మంత్రి పొంగులేటి**


వెలుగుమట్ల భూదాన్ బాధితులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుని అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. వెలుగుమట్ల భూదాన్ భూముల్లో స్థలాలు కోల్పోయిన బాధితుల్లో అర్హులైన వారికి మార్చి 15 నాటికి స్థలాలు ఇస్తామని చెప్పి నాలుగు రోజులు ముందే లబ్దిదారులకు స్థలాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. పదేళ్లు పాలించిన గత పాలకుల నిర్లక్ష్యం వల్ల పేదలకు ఈ దుస్థితి వచ్చిందన్నారు. గత ప్రభుత్వంలోనూ వెలుగుమట్లలో ఇండ్లు కూల్చేందుకు ప్రయత్నించిన పాలకులు ఇప్పుడు పేదలకు కల్లబొల్లి మాటలు చెప్పి తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. పగటి కలలు కంటూ వచ్చేది మా ప్రభుత్వమేనంటూ ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని పొంగులేటి తెలిపారు. ఇందిరమ్మ రాజ్యం ప్రజాప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తుందన్నారు. ఇండ్ల స్థలాలు వచ్చిన లబ్దిదారులు యుద్ధ ప్రాతిపదిక న ఇండ్ల నిర్మాణం చేపట్టాలన్నారు.తనపై ఆరోపణలు వచ్చిన కూడా అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ది చేసేందుకే కృషి చేసినట్లు తెలిపారు.

**స్వేచ్ఛగా జీవించేలా ఏర్పాట్లు : మంత్రి తుమ్మల**


పేదల ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా జీవించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. భూదాన్ ట్రస్ట్ పేరుతో తప్పుడు పత్రాలు సృష్టించి కొంత మంది ముఠాగా ఏర్పడి పేదలను దోచుకున్నారన్నారు. భూ దాన్ భూముల్లో అర్హులను గుర్తించేందుకు గతంలో అధికార యంత్రాంగం ప్రయత్నించినా అక్కడ ముఠా ఇబ్బందులకు గురి చేసిందన్నారు. ప్రభుత్వానికి సమాంతరంగా రాజ్యాంగాన్ని నడిపారన్నారు. భూదాన్ ట్రస్ట్ బోర్డు రద్దయిందని సిసిఎల్ఎ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం వెలుగుమట్లలో ఇండ్లను కూల్చివేసిందన్నారు. ఇండ్లు కోల్పోయిన బాధితులను గుర్తించి అర్హులైన వారికి లబ్ది చేకూరుస్తున్నట్లు తెలిపారు. ఇండ్ల స్థలాలు, ఇండ్లు మంజూరుతో పాటు మౌలిక వసతుల కల్పన కూడా చేస్తున్నామన్నారు. విద్యుత్ సౌకర్యం, రహదారులు, పాఠశాల నిర్మాణం ఇతర మౌలిక వసతులను కల్పించనున్నట్లు తెలిపారు. డిసెంబర్ తొమ్మిదిన సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఇండ్ల గృహ ప్రవేశం చేయనున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. బాధితుల నుంచి దోచుకున్న నగదు మొత్తాన్ని ప్రభుత్వం వసూలు చేపిస్తామన్నారు. బాధితులు నిర్భయంగా ఫిర్యాదులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి తీన్మార్ మల్లన్న, ఎంఎల్ఎ రాందాస్ నాయక్, మేయర్ పునుకొల్లు నీరజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, రాష్ట్ర కార్పోరేషన్ ఛైర్మన్లు రాయల నాగేశ్వరరావు, నాయుడు సత్యనారాయణ, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపారులకు కష్టకాలం..!









**(మొదటిపేజీ తరువాయి)**

డిస్కౌంట్లు, ధరలకు సరుకులు, వస్తువులు రావడంతో ప్రజల వాటికి ఆకర్షితులై మాల్స్‌ను ఆశ్రయిస్తున్నారు. దీంతో స్థానికంగా మండల కేంద్రాల్లో గ్రామాల్లో వ్యాపారం చేసుకొని బ్రతుకుతున్న వారు రోడ్డున పడుతున్నారు. సక్రమంగా వ్యాపారం నడవకపోవడంతో ఆయా షాపుల్లో పనిచేసే గుమ్మస్తాలను ఆర్థిక భారం కావడంతో తీసివేస్తున్నారు. దీని ద్వారా చాలా మంది చిన్న చిన్న వ్యాపార షాపుల్లో పనిచేసే గుమ్మస్తాలు ఉపాధి కోల్పోతున్నారు. క్రమేనా కార్పొరేట్ సంస్థలు తమ వ్యాపారాలను చిన్న చిన్న పట్టణాల్లో ఏర్పాటు చేస్తున్నాయి. జిల్లా కేంద్రాల్లో పెద్ద మాల్స్ ఓపెన్ చేయడంతో పాటు పలు చోట్ల పలు మండలాల్లో మాల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. రోజురోజుకి రకరకాల కార్పొరేట్ కంపెనీల మాల్స్ వస్తూ ఉన్నాయి. ఈ కామర్స్ సంస్థల వలన స్థానిక వ్యాపారాన్ని దెబ్బతీస్తున్నాయి. మారుతున్న ప్రపంచ పరిణామాల నేపథ్యంలో వస్త్ర వ్యాపారంలో పోటీ ఎక్కువ కావడంతో చిన్న చిన్న దుకాణదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొంతమంది పెద్ద పెద్ద దుకాణాల వ్యాపారులు కూడా సరిగా వ్యాపారాలు నడవడం లేదని అంటున్నారు.

**మెడికల్ షాపులకు గడ్డుకాలం**

గత కొన్ని సంవత్సపరాల పాటు ఎదులేకుండా సాగుతున్న మెడికల్ వ్యాపారం కూడా క్రమంగా సంక్షోభంలోకి వెళ్లిపోతుంది. ప్రైవేటు వైద్యులు సొంతంగా ప్రైవేట్ హాస్పిటల్స్, మెడికల్ షాపులు పెట్టుకోవడం, రకరకాల కార్పొరేట్ కంపెనీలకి సంబంధించి మెడికల్ స్టోర్స్ కూడా మండలాల్లో, గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేశారు. దీంతో చాలామంది మెడికల్ వ్యాపారులు మందులపై డిస్కౌంట్ ఇస్తూ పోటీపడుతూ వ్యాపారం నడపాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**వ్యాపార రంగంపై ఉచిత బస్సు ఎఫెక్ట్**

తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించారు. దీంతో మండల కేంద్రంలోని కిరాణం, వస్త్ర దుకాణాలు, ఎలక్ట్రికల్ షాపులు, ఫర్నిచర్ షాపులు, మెడికల్ షాపులు, ఇలా పలు వ్యాపారాలకి సంబంధించి జిల్లా కేంద్రానికి వెళ్లిపోవడంతో మండల కేంద్రంలోని వ్యాపారులు దివాలా తీశారు. ఉచిత బస్సు సౌకర్యం వలన జిల్లా కేంద్రంలోకి వెళ్తే అన్ని అందుబాటులో ఉంటాయని ప్రజలు మాల్స్‌కి వెళ్లడంతో మండల కేంద్రంలోని వ్యాపారాలు సంక్షోభంలో పడ్డాయి.

# ఇలా చేయాలంటే అలా కూల్చాలా..!?



(ఫైల్)



(ఫైల్)

**(మొదటిపేజీ తరువాయి)**

మినహాయించి మిగిలిన వాటన్నింటిని నేల మట్టం చేశారు. దశాబ్ద కాలం పాటు నీడ నిచ్చిన గూడు కండ్ల ముందే యంత్రాల దాటికి కుప్పకులుతుంటే వందలాది మంది పేదలు రోదించారు. అది అక్రమమని, ప్రభుత్వ భూములను ఆక్రమించరాదని అధికార యంత్రాంగం ఈ పనికి పూనుకున్నది. వెలుగుమట్లలో ఫిబ్రవరి 24న జరిగిన ఘటన రాష్ట్ర వ్యాప్తంగానే కాదు జాతీయ స్థాయిలోనూ చర్చనీయాంశమైంది. ఔనన్న కాదన్న రేవంత్ సర్కార్ బదానమైంది. ఓ దశలో సమాధానం చెప్పలేని పరిస్థితిలో ఈ ప్రభుత్వం దోషిగా నిలబడింది. అంతే కాదు విపక్షాలకు ఓ పదునైన ఆయుధాన్ని ఇచ్చినట్లయింది. చివరకు భూదాన్ భూముల్లో నివాసాలు ఏర్పాటు చేసుకున్న వారిలో 311 మంది అర్హులని వారికి ఇంటి స్థలం, ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం చివరకు బుధవారం ఆ మాట నిలబెట్టుకుంది. ఖమ్మం కలెక్టరేట్‌లో జిల్లాకు చెందిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా పట్టాలను అందజేశారు.

**కూల్చివేతల కొరకు ఒత్తిడి ఎవరిది...?**

పదేళ్ల పాటు నివాసాలు ఏర్పాటు చేసుకుని ప్రభుత్వ భూమిలో (భూదాన్) నివాసం ఉంటుంటే ఆ వైపు కన్నెత్తి చూడని అధికారులు ఇందులో ప్రత్యక్షంగానో పరోక్షంగానో సహకరించిన అధికార యంత్రాంగం ఆ వైపు కన్నెత్తి చూడలేదు. ఉన్న ఫలానా యుద్ధ రంగాన్ని తలపించే రీతిలో పెద్ద ఎత్తున పోలీసులను దింపి ఇండ్లను నేలమట్టం చేసింది. దీనితో పేదలు తీవ్రంగా నష్టపోయారు. ఏ స్థాయిలో నష్టపోయారంటే ఓ పదేళ్ల వరకు కొలుకునే పరిస్థితి లేకుండా పోయింది. నివాసాలు ఉన్నప్పుడే అధికారులు ఇంటింటి సర్వే నిర్వహించి ఎవరు అర్హులు, ఎవరు స్థానికులు, ఎవరు స్థానికేతరులు అనే వివరాలను సేకరించి అనర్హులను ఆ ప్రదేశం నుంచి నిర్ణీత గడువు ఇచ్చి బయటకు పంపవచ్చు. బయటకు వెళ్లని పక్షంలో చర్యలు తీసుకోవచ్చు. అలానే లబ్దిదారులకు ఇప్పుడు చూపినట్లు ప్రత్యామ్నాయ స్థలాలు ఇచ్చి అక్కడే ఇందిరమ్మ ఇండ్లకు పట్టాలు ఇచ్చి భూదాన్ భూముల్లో నుంచి ఖాళీ చేయించవచ్చు. అలా చేయకుండా ఉప్పెనల పడి కూల్చివేసి ఇప్పుడు పట్టాలు ఇవ్వడమంటే గిచ్చి జోలపడిన చందంగా ఉందని కొందరు ఆక్షేపిస్తున్నారు. భూదాన్ భూముల్లో చాలా మంది స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. అవి నేల మట్టమయ్యాయి. ఇండ్లు కూల్చి స్థలమిచ్చిన ఈ ప్రభుత్వ వైఖరిని ఎలా సంబోధిస్తారో అర్థం కావడం లేదు. ప్రభుత్వానికి జరగాల్సిన నష్టం జరిగిపోయింది. కానీ ఇప్పుడు ఆ కూల్చివేతల వెనక ఉన్న రాజకీయ ఒత్తిడి ఏమిటి, ఎవరి ఒత్తిడి మేరకు అధికారులు ఆ దుశ్చర్యకు పాల్పడ్డారు అన్న విషయం మాత్రం ఖచ్చితంగా తేల్చాల్సి ఉంది. ప్రభుత్వ తీరు కూడా చేతులు కాలాక ఆకులుపట్టుకున్నట్లు జరిగిన నష్టాన్ని పూడ్చుకునేందుకు పట్టాలు పంపిణీ చేశారన్న అపవాదును మూటకట్టుకున్నది తప్ప పేదల పక్షాన ప్రభుత్వం నిలబడిందన్న భావన కలిగించ లేకపోయింది.

**మోడల్ కాలనీగా తీర్చిదిద్దాలి :**

వెలుగుమట్లలో పేదల కోసం కేటాయించిన ఇండ్ల స్థలాల్లో పూర్తిగా ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఒక మోడల్ కాలనీగా తయారు చేయాల్సి ఉంది. విద్యుత్, త్రాగునీరు, ఇతర మౌలిక వసతులను కల్పించాల్సి ఉంది. అలాగే మిగిలిన పేదలను కూడా రోడ్డున పడేయకుండా వీలైనంత మేర లబ్దిదారులందరికీ ఇండ్ల స్థలాలు, ఇండ్లు కేటాయించేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది.

# ప్రజా మరుగుదొడ్లు ప్రజలకు ఉపయోగపడాలి

**ఎమ్మెల్యే రాందాస్‌నాయక్**




**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీలో ప్రజాపాలన ప్రగతి కార్యక్రమం 99 రోజుల్లో భాగంగా బుధవారం వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ ప్రజా మరుగుదొడ్లు పరిశీలించి ఆ ప్రాంతాన్ని చీపిరి చేతబట్టి పారిశుద్ధ్యాన్ని పారద్రోలే విధంగా పనిచేశారు. అనంతరం ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ వైస్ చైర్మన్ కట్ల సంతోష్‌తో కలిసి మాట్లాడుతూ ప్రజా మరుగుదొడ్లు ప్రజలకు అందుబాటులో ఉండాలని శుభ్రత ముఖ్యమని మరుగుదొడ్ల నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని తెలిపారు. మనందరం మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే పారిశుద్ధ్య లోపం కనిపించదు అని ఆయన అన్నారు. నిత్యం మరుగుదొడ్లపై పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. అదేవిధంగా 99 రోజుల ప్రణాళికలో అభివృద్ధి పనులతో పాటు పారిశుద్ధ్యం పెండింగ్ పనులను కూడా పూర్తి చేయాలని ఆయన అన్నారు. ప్రభుత్వం ప్రతిఒక్కరికి న్యాయం జరగాలని ఉద్దేశ్యంతో ప్రజాపాలన ప్రగతి కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, డాక్టర్ కాపా మురళీకృష్ణ, మార్కెట్ చైర్మన్ బోళ్ళ గంగారావు, కౌన్సిలర్లు ధీరావత్ వెంకటేశ్వర్లు, మోరు శ్రీకాంత్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు శీలం చంద్రశేఖర్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్ గురులింగం, శానిటేషన్ అధికారి వీరన్న , మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరడెడ్డి, తమ్మి అశోక్, సీతారాములు, వుండ్రు శ్యామ్‌బాబు, వీరంశెట్టి సీతారాములు, పల్లపు కొండలు, రేచర్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# పది విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రిని పంపిణీ చేశారు. బుధవారం ఖమ్మం నగరంలోని కొత్తగూడెం ప్రభుత్వ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లు, స్కేల్, ఎరైజర్ లను సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పడగాల మల్లేష్ మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడి లేకుండా పదవ తరగతి పరీక్షలను రాయాలన్నారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఇటువంటి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సిపిఐ శాఖ సహాయ కార్యదర్శి మాకనబోయిన నాగేశ్వరరావు, బుడిగె వెంకన్న, ఏఐఎస్ఎఫ్ కొత్తగూడెం కార్యదర్శి సూరి, శీతల



వెంకటేశ్వర్లు, వినోద్, దంతాల శ్రీకాంత్, బుడిగె ప్రసన్న, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# 16న మధ్యాహ్న కార్మికుల చలో హైదరాబాద్

**ప్రజాపక్షం/సత్తుపల్లి:** మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల సాధన కోసం రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ఈనెల 16న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఏటియూసి తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు నిమ్మటూరు రామకృష్ణ. బుధవారం సత్తుపల్లి మండల విద్యాశాఖ అధికారి నక్కా రాజేష్ రావు కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కార్మికులతో కలిసి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.10 వేతనం పెంచుతామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టటమే కాకుండా ఎన్నికల ముందు జరిగిన మధ్యాహ్నం భోజనం కార్మికుల నిరాహార దీక్ష శిభిరాల వద్ద ఆ పార్టీ నాయకులు హామీ ఇచ్చారని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు పూర్తవుతున్న కార్మికులకు రూ. పదివేల అందటం లేదని, ఈనెల 20న ప్రవేశపెట్టే బడ్జెట్లో నిధులు కేటాయించి, తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు నిమ్మటూరి. గత ప్రభుత్వ పది ఏండ్ల కాలంలో పెండింగ్లో ఉన్న అల్పాహారం బిల్లులను తక్షణమే చెల్లించి వచ్చే విద్యా సంవత్సరానికి గాను అల్పాహార పథకాన్ని భోజన కార్మికుల ద్వారానే నిర్వహించాలని కోరారు. కావాల్సిన నిధులను ముందస్తుగా రిలీజ్ చేసి కార్మికులకు సదుపా



యాలు కల్పించాలని అలాగే మధ్యాహ్నం భోజన కార్మికులు గత 24 సంవత్సరాలుగా పనిచేస్తున్న వారికి ప్రభుత్వం ఎటువంటి గుర్తింపు కార్డు గాని అపాయింట్మెంట్ లెటర్ గాని లేవని ఇప్పటికైనా ప్రభుత్వం వారిని కార్మికులుగా గుర్తించి గుర్తింపు కార్డులు అందజేయాలని వీరికి ఉద్యోగ భద్రత కల్పించాలని,ఈ ఎస్.ఐ.పిఎఫ్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మధ్యాహ్నం భోజనం పథకం వర్కర్స్ యూనియన్ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే రహీమున్నిసా, మహాదేవ లక్ష్మి , జక్కంపూడి వెంకటలక్ష్మి , జై నాగమ్మ, సిపిఐ మండల పార్టీ కార్యదర్శి తడికమళ్ళ యోబు, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు శాస్త్రీయ పద్ధతులను అనుసరించాలి

**- కూసుమంచి వ్యవసాయ సంచాలకులు మిట్టపల్లి సతీష్**




**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** రైతులు శాస్త్రీయ పద్ధతులను అనుసరించడం ద్వారా పంటల దిగుబడులు పెంచుకోవచ్చని కూసుమంచి సహాయ వ్యవసాయ సంచాలకులు మిట్టపల్లి సతీష్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని పొన్నెకల్లు గ్రామంలో గల రైతువేదికలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆద్వర్యంలో రికగ్నిషన్ ప్రియర్ లెర్నింగ్ శిక్షన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ...రసాయనిక ఎరువులు అధికంగా వాడటం వలన భూసారం క్షిణించే ప్రమాదం ఉందన్నారు. యూరియాకు ప్రత్యామ్మయంగా నానో యూరియా, నానో డిఏపి ఎరువులను వాడటం ద్వారా భూసారం పెరుగుతుందన్నారు. అలాగే ప్రకృతి వ్యవసాయాన్ని అలవరుచుకోవాలని రైతులకు సూచించారు. భూమిలో సేంద్రియ కర్బనం పెంపొదించుకునేందుకు పచ్చి రొట్ట ఎరువులను పంటకు ముందు కలియదున్నాలన్నారు. అలాగే ఉద్యానవన అధికారిని అపర్ణ వైవిధ్యం, ఆయిల్‌ఫాంసాగుపై వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోటి శ్రీనివాసరావు, ఆత్మ డైరెక్టర్లు రాజవరపు శ్రీదేవి, వెంకట్‌రెడ్డి, దొంతగాని సత్యం, కొంపెల్లి మహేష్, ఏఓ ఉమానగేష్, ఏఈఓలు ఆదర్శ్, వంశీ, శ్రీకావ్య, హిమబిందు, నజ్మాకౌసర్ తదితరులు పాల్గొన్నారు.

# టాలెంట్ స్కూల్ విద్యార్థులకు బహుమతులు

**ప్రజాపక్షం/సత్తుపల్లి:** శ్రీ రామకృష్ణ వివేకానంద భావ ప్రచార పరిషత్ తెలంగాణ, రామకృష్ణ సేవా సమితి సత్తుపల్లి వారి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన "భారతీయ మహిళ" అనే పుస్తకంపై జరిగిన పరీక్షలో టాలెంట్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ పరీక్షలో సత్తుపల్లి డివిజన్ స్థాయిలో ముప్పాళ కావ్య



ప్రథమ బహుమతి, కొట్టే మౌనిష, చిన్నంశెట్టి లాస్యశ్రీ తృతీయ బహుమతులు సాధించారు. అదే విధంగా షేక్ ఆస్పియా, షేక్ ఆరీఫా, ఎండి సానియాలు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రశంసా పత్రాలు పొందారు. విజేతలకు గంగారం 15వ బెటాలియన్ కమాండెంట్ అంజయ్య, సత్తుపల్లి మండల విద్యాశాఖ అధికారి రాజేశ్వరరావు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విజేతలను టాలెంట్ స్కూల్ కరెస్పాండెంట్ పులి శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ పులి అరుణ అభినందించారు. కార్యక్రమంలో స్కూల్ ఇన్‌చార్జ్ శంకర్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# తోఫా పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/సత్తుపల్లి:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రంజాన్ పండుగ సందర్భంగా నిర్వహిస్తున్న ఈద్ కా తోఫా కార్యక్రమంలో భాగం గా పేద ముస్లిం మహిళలకు బట్టల పంపిణీ కార్యక్రమాన్ని సత్తుపల్లి ఎమ్మెల్యే డా.మట్టా రాగమయి దయానంద్ బుధవారం నిర్వహించారు.



కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని పేద ముస్లిం మహిళలకు బట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ పండుగ ఆధ్యాత్మికత, సహనం, సేవాభావానికి ప్రతీక అని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన "ఈద్ కా తోఫా" కార్యక్రమం ద్వారా పేద ముస్లిం మహిళలకు ఉపయోగకరమైన సహాయం అందుతుందని పేర్కొన్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు సహాయం అందించడమే లక్ష్యమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రెహానా కమల్ పాషా, సీనియర్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు, వార్డ్ కౌన్సిలర్లు విరివాడ అపర్ణ , షేక్ నసీమా, షేక్ హకీమ్ , గ్రాండ్ మౌలాలి , తహశీల్దార్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షా సామగ్రి పంపిణీ

**ప్రజాపక్షం/వైరా:** వాసవి డైమండ్ క్లబ్, వాసవి వనిత క్లబ్, వైరా ఆర్యవైశ్య మహాసభ మండల, పట్టణ సంఘం ఆధ్వర్యంలో వాసవి డైమండ్ క్లబ్ వైరా అధ్యక్షులు నంబూరి శ్రీనివాసరావు, వాసవి వనిత క్లబ్ వైరా అధ్యక్షురాలు మిట్టపల్లి



మహాలక్ష్మి వారి స్వంత ఆర్థిక చేయూతతో బుధవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు అండగా ఉండాలని పరీక్ష సామాగ్రిని అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పెరుమాళ్ళ కృష్ణమూర్తి, నూకల శ్రీనివాసరావు, మిట్టపల్లి కిరణ్‌కుమార్, నంబూరి శ్రీనివాసరావు, మిట్టపల్లి మహాలక్ష్మి , కొణతాలపల్లి వెంకటసుజిత్, గజ్జల కృష్ణమూర్తి, వజినేపల్లి చక్రవర్తి, నూకల ప్రసాద్‌రావు, వెంకటసుబ్బారావు, గజ్జల కృష్ణమూర్తి, భాస్కరరావు, కొల్లా వెంకట రాంబాబు, గ్రంది విశ్వేశ్వరరావు, సతీష్, నరసింహారావు, వజినేపల్లి రవి, రాయల అన్నపూర్ణ, మిట్టపల్లి సుధారాణి, రాయల లలిత, కొప్పురావూరి భూలక్ష్మి , వెచ్చా మంగతాయారు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలు ఆదర్శనీయం

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** సమానత్వం, సామాజిక న్యాయం, విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలని అంబేద్కర్ చూపిన మార్గం ఆదర్శనీయం అని కౌన్సిలర్ ఏనుగు స్వరూపమ్మ అన్నారు. బుధవారం ఏదులాపురంమున్సిపాలిటీ లోని 2వ వార్డులో అంబేద్కర్ కమిటీ



సభ్యుల ఆధ్వర్యంలో అంబేద్కర్ లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ...ఆయన చూపిన దారిలో నడిస్తే సమాజంలో మార్పు సాధ్యమవుతుందన్నారు. అలాగే అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం అంబేద్కర్ కమిటీ ద్వారా కౌన్సిలర్ చేతుల మీదుగా పదవతరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు ఏనుగు మహేష్, అంబేద్కర్ కమిటీ సభ్యులు నందిగామ కిరణ్, నీలం శ్యామ్‌కుమార్, కందుల బాబు, లింగయ్య, జోగు బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా చైతన్యమే సామాజిక మార్పుకు నాంది



- హక్కుల పరిరక్షణ కోసం మహిళలు ఐఖ్యంగా పోరాడాలి
- అన్ని రంగాల్లో మహిళలకు సమాన అవకాశాలు కల్పించాలి
- ఆర్థిక స్వావలంబనతోనే సాధికారత
- ఏఐటియూసి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

**ప్రజాపక్షం/ఖమ్మం :** మహిళా చైతన్యమే సామాజిక మార్పుకు నాంది పులుకుతుందని, మహిళల కోసం రూపొందించిన రక్షణ చట్టాలు, హక్కులు పరిరక్షించబడాలంటే ఐఖ్య పోరాటాలు చేయాలని ఏఐటియూసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్క్స్ యూనియన్ (గుర్తింపు సంఘం) కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, బ్రాంచ్ కార్యదర్శి రమణ మూర్తి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏఐటియూసి మహిళా విభాగం ఆధ్వర్యంలో సింగరేణిప్రధాన కార్యాలయం, మెయిన్ హాస్పటల్‌లో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న ఐటి జిడిఎం రాజ్యలక్ష్మి, పద్మ, డా.రాజీవ్ తేజ్, స్టాఫ్‌నర్సు విజయలక్ష్మిలను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అధికారి రాజ్యలక్ష్మి, డా. రాజీవ్ తేజ్ మాట్లాడుతూ మహిళలు మానసికంగా, శారీరకంగా ధృడంగా ఉండాలన్నారు. మహిళా ఉద్యోగులు ఎందులోనూ తక్కువ కాదనే విధంగా ఉండాలని, అత్యంత సమర్థవంతంగా చాకచక్యంగా విధులు నిర్వహించాలన్నారు. ఇటు ఉద్యోగా బాధ్యతలు, ఇంటి బాధ్యతలను శక్తి వంచనే లేకుండా సమర్ధవంతంగా ముందుకు తీసుకెళుతున్న మహిళలు నిజంగా బలవంతులని చెప్పారు. అదే విధంగా పివికే 5 ఇంక్లైన్, అండర్ గ్రౌండ్ మైన్‌లో 10 మంది మహిళా అధికారులు సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇకముందు కూడా సింగరేణిలో మహిళా సాదికారత వాతావరణం ఉంటుందని, సంస్థ ఉన్నతిలో మహిళా పాత్ర ఉన్నతమైనదిగా ఉండేలా నడుచుకోవాలని హితవు పలికారు. సింగరేణి యాజమాన్యం మహిళా సౌకర్యాల కోసం క్రేచ్ రూమ్ ఏర్పాటు చేయాలని, ప్రత్యేక డైనింగ్ హాల్ ఏర్పాటు చేయాలని, ఉద్యోగులకు ఎలాంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా ఏఐటియూసి నాయకులు వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉషా, సౌమ్య, రజిత, శారద, రామా, పూజితతో పాటు పలువురు మహిళా ఉద్యోగులు పాల్గొనగా, ఉపాధ్యక్షులు క్రిష్టాఫర్, సహాయ కార్యదర్శి రాము, అర్గనైజింగ్ కార్యదర్శులు వినిత్, రవీందర్, నాగయ్య, శ్యాం రంజిత్, రామకృష్ణ, అనంతలక్ష్మి, సరిత, డా.వినూత్న, డా. సువర్ణ రేఖ, కృష్ణవేణి, పుష్ప, మౌనిక, వరుణ్యా, మమతా, కళ్యాణి, నాగమణి, నాగగీత తదితరులు పాల్గొన్నారు.

# రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

-ఏడిఏ కొంగర వెంకటేశ్వరరావు



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** వ్యవసాయ యాంత్రీకరణ పథక రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఖమ్మం డివిజన్ వ్యవసాయ సహయ సంచాలకులు కొంగర వెంకటేశ్వరరావు తెలిపారు. ఖమ్మం నగరంలోని అల్లిపురం రైతు వేదిక నందు వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో రైతు శిక్షణా కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొంగర వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం యాంత్రీకరణ పథకంలో భాగంగా రాయితీపై యంత్ర పరికరాలను రైతులకు, రైతు మిత్ర సంఘాలకు అందిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ సాగు చేపట్టాలన్నారు. యాంత్రీకరణ పథకానికి రైతులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఉద్యానవన శాఖాధికారి నగేష్ మాట్లాడుతూ ఆయిల్ పాం సాగుపై రైతులు దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వం బిందు సేద్యంకు సంబంధించి పరికరాలకు రాయితీని అందిస్తుందన్నారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం డ్రోన్ వినియోగం పై రైతులకు క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధికారులు అరుణకుమారి, కిషోర్‌బాబు, అరుణ జ్యోతి, సొసైటీ మాజీ ఛైర్మన్ రావూరి సైదబాబు, ఆత్మ సభ్యులు ముప్పారపు బాలకృష్ణ, వి.మల్లేశ్వరరావు, ఎఈవోలు, రైతులు పాల్గొన్నారు.

# కారుడ్రైవర్ నుంచి సర్పంచ్‌గా..!

- మంత్రి పొంగులేటి సహకారంతో అభివృద్ధికి కేరాఫ్‌గా గ్రామం
- ప్రజాపక్షం ప్రత్యేక ఇంటర్వ్యూలో కస్నాతండా సర్పంచ్ బానోత్ పాప



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఒక సాధరణ కారు డ్రైవర్‌గా జీవితం ప్రారంభించి.. కష్టపడి గ్రామ ప్రజల విశ్వాసంతో సర్పంచ్ అయ్యారు. రాజకీయ కుటుంబంతో పాటు గ్రామ సమస్యలను దగ్గరగా చూసిన అనుభవంతో గ్రామానికి మంచి చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నాడు. ఈ నేపథ్యంలో ఐదేండ్లు తన ప్రయాణం ఏవిధంగా ఉండబోతుందో ప్రజాపక్షం ప్రత్యేక ఇంటర్వ్యూలో సర్పంచ్ బానోత్ పాప పంచుకున్నారు.

**ప్రశ్న : మీరు ఊరికి ఏమి చేయాలనుకుంటున్నారు?**

**సమాధానం :** ప్రధానంగా మా ఊరిలోకి వచ్చే రోడ్డు, ఇంటర్నల్ రవాన సౌకర్యం, కనెక్టింగ్ రోడ్లు ఏర్పాటు చేపిస్తాను. ప్రజలకు ఉపయోగపడే కమ్యూనిటీ హాల్, పల్లె దవాఖానలను నిర్మాణంతో పాటు స్కూల్ లో ముగ్గురు మాత్రమే విద్యార్థులున్నారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి 20మందిని చేర్పించేలా పాఠశాలను మారుస్తాను. ఇందుకు తమ ముగ్గురు వార్డు సభ్యుల పిల్లలను చేర్పిస్తాను.

**ప్రశ్న : ప్రస్తుతం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు?**

**సమాధానం :** రోడ్లు, పైప్‌లైన్ లీకేజీలు, గేట్‌వాల్ , పారిశుధ్య, మంచినీటి సమస్యలు ఉన్నాయి. వీటన్నింటి కోసం పరిష్కారం ప్రారంభిచాము. చాల వరకు పైప్‌లైన్ లీకేజీలు చేపించి, గేట్‌వాల్‌లు పెట్టించాను. కేవలం మిషన్ భగీరథతో కాలనీకి మాత్రమే మంచినీరు వచ్చేది. అలాగే బావిలో నుంచి నీరు గ్రామానికి అందుతుంది. అయితే ఇప్పుడు ఆకేరులో నుంచి ట్యాంకుకు నీరు ఎక్కిస్తున్నాము. కరెంట్ సమస్యలు 80శాతం పరిష్కారం చేపించాను.

**ప్రశ్న : ప్రజల నుంచి ఎలాంటి స్పందన వస్తుంది?**

ప్రజల నుంచి మంచి స్పందన ఉంది. నేను ఊరికి ఏమైతే చేస్తాననని ప్రజలు నమ్మారో ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్నాను. ప్రజలకు జవాబుదారితనంగా ఉండాలని, పంచాయతీ కార్యాలయంలో సమూల మార్పులు చేపించాను. ఆ తేడాను చూసి ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నేను కూడా పంచాయతీలోనే ఉంటూ వస్తున్న ప్రజల సమస్యలను తెలుసుకుని, పరిష్కార మర్గాలు వెతుకుతున్నాను.

**ప్రశ్న : చివరగా ఏమైనా చెప్పాలనుకుంటున్నారా?**

**సమాధానం :** మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిగారి చొరవతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాను. కావాల్సిన నిధులు తీసుకువచ్చి రోల్‌మోడల్ విలేజ్‌గా ప్రతి రంగలో నిలుపుతాను. ఇది ఇతర గ్రామాలకు సైతం ఆదర్శంగా నిలపడమే లక్ష్యం. గతంలో ఆకేరు సృష్టించిన భయోత్పాతాన్ని దృష్టిలో ఉంచుకుని, అక్కడ సీసీ కెమెరాలను ఏర్పాటు చేపించి, పంచాయతీలో మానటరింగ్ చేసేలా చర్యలు తీసుకుంటాను.అలాగే పంచాయతీలో నెట్ సౌకర్యం కల్పించి చదువుకునే విద్యార్థులకు సాంకేతిక అవకాశాన్ని కల్పిస్తాను.

# ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన



**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** మండల పరిధిలోని పంగిడి గ్రామంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం గ్రా మంలో జరిగిన కార్యక్రమంలో తెలంగా ణ గ్రామీణ బ్యాంక్ (పాండురంగాపురం)బ్రాంచ్ మేనేజర్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి పథకంలో బ్యాంకు ఖాతా కలిగిన ప్రతి ఒక్కరూ చేరాలని సూచించారు. ఆర్థిక అక్షరాస్యతపై ఖాతాదారులకు అవగాహన కల్పించారు. ఇటీవల మృతిచెందిన గ్రామానికి చెందిన బ్యాంకు ఖాతాదారుడు భూక్యా జగన్ భార్య దేవికి ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకం క్రింద మంజూరైన రెండు లక్షల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్లు శ్రీనివాస్, రవికుమార్, మోహన్, లత పాల్గొన్నారు.

# వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ పాటించాలని విశ్రాంత ఎంపిడివో కొండ పద్మ తెలిపారు. బుధవారం ఖమ్మం నగరం కొత్తూరు 2 అంగన్‌వాడీ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ గర్భిణీలు,బాలింతలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలిపారు. అంగన్ వాడీ కేంద్రంలో అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గర్భిణీలు, చిన్నారులు, బాలింతలు అంగన్ వాడీ కేంద్రానికి సబ్బులు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ నాగమణి, ఆయా సీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# తేనేటి విందులో పాల్గొన్న నూతి సత్యనారాయణ



**ప్రజాపక్షం/ వైరా :** వైరా మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు టీచర్స్ కాలనీలో తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య కార్పోరేషన్ జిల్లా అధ్యక్షులు గ్రంధి ప్రవీణ్ నివాసంలో జరిగిన తేనేటి విందులో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ పాల్గొన్నారు. బుధవారం తేనేటి విందులో జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్‌తో పాటు జిల్లా కాంగ్రెస్ వైద్య విభాగం అధ్యక్షులు డా॥ కాపా మురలీకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రంధి ప్రవీణ్ వారికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం శాలువలతో సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా నూతి సత్య నారాయణ మాట్లాడుతూ యువత రాజకీయాల్లో రాణించాలని, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ బోళ్ల గంగారావు, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ ముళ్లపాటి సీతారాములు, పమ్మి అశోక్, వేముల రత్నాకర్, ఉండ్రు శ్యాంబాబు, మిట్టిల్లి నాగి, వీరంశెట్టి సీతారాములు పాల్గొన్నారు.

# ఖమ్మంలోనే ప్లాట్లు కావాలంటున్న భూదాన్ బాధితులు

## వెలుగుమట్ల భూదాన్ బాధితుల్లో మండలంలో మొత్తం 12 మంది



**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** తిరుమలాయపాలెం మండలానికి చెందిన భూదాన్ బాధితులు తమకు ఖమ్మం పట్టణంలోనే ప్లాట్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. మండలంలో మొత్తం 12 మంది వెలుగుమట్ల భూదాన్ బాధితులు ఉన్నారని, వీరిలో ఇద్దరికీ ఖమ్మంలో ఇప్పటికే ప్రత్యామ్నాయ స్థలం కేటాయించగా, మరో ఇద్దరికీ తిరుమలాయపాలెం స్థానికంగా స్థలం ఏర్పాటు చేసినట్లు సమాచారం. అయితే మిగతా ఎనిమిది మంది బాధితులు మాత్రం తమకు తిరుమలాయపాలెంలో కాకుండా ఖమ్మం పట్టణంలోనే ప్లాట్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. పట్టణంలోనే జీవనోపాధి అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, విద్య, వైద్యం, ఉపాధి వంటి అవసరాల దృష్ట్యా ఖమ్మంలో స్థలం కేటాయిస్తే తమ కుటుంబాలకు భవిష్యత్తు భద్రంగా ఉంటుందని వారు పేర్కొంటున్నారు. భూదాన్ భూముల సమస్యల కారణంగా చాలా కాలంగా ఇబ్బందులు పడుతున్నామని, ఇప్పుడు ప్రభుత్వం పునరావాసం కల్పించే సమయంలో తమ అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని బాధితులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఖమ్మంలో ఇప్పటికే కొందరికి స్థలాలు ఇచ్చినట్లే మిగతా బాధితులకు కూడా అక్కడే ప్లాట్లు కేటాయించాలని వారు కోరుతున్నారు. ఈ విషయంపై జిల్లా అధికార యంత్రాంగం స్పందించి బాధితులకు న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు. భూదాన్ బాధితుల సమస్యపై త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలన్న డిమాండ్ పెరుగుతోంది. ఇట్టి విషయమై మండల తాసిల్దార్ లూథర్ విల్సన్ ని వివరణ కోరగా తిరుమలాయపాలెం మండలానికి సంబంధించిన 12 మంది బాధితులలో ఒక ఇద్దరికీ ఈరోజు ఖమ్మం లో అధికారికంగా పట్టాలు ఇవ్వటం జరిగిందని మరో ఇద్దరికి తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఇవ్వడం జరిగిందని మిగతా బాధితులు మాకు ఖమ్మంలోనే ప్లాట్లు కావాలని ఉన్నారని, వారిని ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని వారికి ప్రభుత్వ నిర్ణయాలకు కట్టుబడి ఏర్పాటు చేస్తామని తెలియజేయడం జరిగిందని తహసిల్దార్ లూథర్ విల్సన్ ఎంపీడీవో షేక్ శిలా సాహెబ్ తెలిపారు.

# 14 నుండి పదో తరగతి పరీక్షలు

**ప్రజాపక్షం/ఖమ్మం :** ఈనెల 14వ తేది నుండి ఏప్రిల్ 16వ తేది వరకు పదో తరగతి పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ మేరకు జిల్లాలో దాదాపుగా అన్ని ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 73 సెంటర్లు ఏర్పాటుచేయగా వీటిలో 12731 మంది రెగ్యు లర్, 404 మంది ప్రైవేటు విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఉ.9.30 గం. నుండి మధ్యాహ్నం 12.30 గం.ల వరకు పరీక్ష జరగనుంది. పరీక్షాకేంద్రాల వద్ద తగిన ఏరాట్లు చేయాలని అధికారులు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. పరీక్షా కేంద్రాల సమీపంలో స్టేషనరీ, జిరాక్స్ సెంటర్లు మూసివేయాలన్నారు. పరీక్షలు ముగిసేంత వరకు 163 బి సెక్షన్ అమల్లో ఉంచనున్నారు.

# మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి

- మేయర్ గణేష్
- 41,47 డివిజన్లలో విస్తృత పర్యటన
- మేయర్ దృష్టికి సమస్యలు తీసుకెళ్లిన కార్పొరేటర్ జివి





ప్రజాపక్షం/పాల్వంచ : మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తామని కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ అన్నారు. బుధవారం కార్పొరేషన్ పరిధిలోని 41,47 డివిజన్లలో డిప్యూటీ మేయర్ సిరిపురలపు లలితకుమారి, కార్పొరేటర్లు గుర్రం వెంకటేశ్వర్లు, అన్నపూర్ణతో కలిసి కలియ తిరిగారు. ప్రజాపాలనప్రగతి ప్రణాళికలో భాగంగా పలు పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు గుర్రం వెంకటేశ్వర్లు, అన్నపూర్ణలు పలు సమస్యలు మేయర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ పలు ప్రాంతాల్లో డ్రైన్లు కూలిపోయి ఉన్నాయని, వాటికి శాశ్వత మరమ్మత్తులు చేపట్టాలని, లేదంటా వాటి స్థానంలో కొత్త పనులు చేపట్టాలని ఆధికారులను ఆదేశించారు. బతుకమ్మ ఘాట్, మినీ ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాలను పరిశీలించిన ఆయన వాటి అభివృద్ధికి కార్యచరణ చేపట్టాలన్నారు. డివిజన్ల పరిధిలో కాలువలు, పూడికతీత పనులు చేపట్టి మురుగు నీరు సక్రంగా ప్రవహించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో, ప్రధాన రహదార్లు, కాలనీలలో పారిశుధ్య డ్రైవ్ నిర్వహించి పరిసరాలు సుందరంగా ఉండేలా చూడాలని, ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించాలని సూచించారు. అనంతరం సమస్యల పరిష్కారాన్నికోరుతూ మేయర్‌కు కార్పొరేటర్ గుర్రం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మహిళలు వినతి పత్రాన్ని సమర్పించారు. దానిపై సానుకూలంగా స్పందించిన మేయర్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వీసంశెట్టి పూర్ణ చంద్రరావు, కార్పొరేషన్ అధికారులు, డివిజన్ ప్రజలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పోషకాహార భోజనం తప్పనిసరిగా అందించాలి

సీడీపీవో రేవతి



ప్రజాపక్షం/బూర్గంపాడు: విద్యార్థులకు పోషకాహార భోజనం తప్పనిసరిగా అందించాలని సీడీపీవో రేవతి అన్నారు. బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో గిరిజన సంక్షేమ ప్రభుత్వ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా పాఠశాల నిర్వహణ, విద్యార్థుల చదువు, భోజన ఏర్పాట్లను ఆమె సమగ్రంగా పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న విద్యా సదుపాయాలు, పోషకాహార భోజనం వంటి అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. సందర్శనలో భాగంగా ముందుగా పాఠశాలలోని ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్లను పరిశీలించి, ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. అనంతరం తరగతి గదులను సందర్శించి విద్యార్థుల చదువు స్థాయిని పరిశీలించారు. కొంత మంది విద్యార్థులను ప్రశ్నలు అడిగి వారి అభ్యాస స్థాయిని తెలుసుకున్నారు. విద్యార్థులు క్రమ శిక్షణతో చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానాలను సాధించాలని ప్రోత్సహించారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించి, ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం తప్పనిసరిగా విద్యార్థులకు భోజనం అందించాలని, పోషకాహారంతో కూడిన ఆహారం అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సక్కుబాయి, ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి, పిఈటి ముత్తయ్య, సిబ్బంది సుజాత రాణి, లక్ష్మీ, సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ నూతన భవనానికి శంకుస్థాపన



ప్రజాపక్షం/మణుగూరు: మణుగూరు మండలంలోని కూనవరం గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణానికి రూ.20 లక్షల అంచనా వ్యయంతో పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శంకుస్థాపన చేశారు. గ్రామ ప్రజలకు మెరుగైన పరిపాలన సేవలు అందించేందుకు ఈ నూతన భవనం ఎంతో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎమ్మార్వో అద్దంకి నరేష్, ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ ఏఈ సాయి తేజ, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ రాహుల్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అరుంధతి, మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, 14 టైర్ యూనియన్ అధ్యక్షులు దుగ్గంపూడి ఈశ్వర్ రెడ్డి, కూనవరం సర్పంచ్ కోటుం మనోజ్ కుమార్, అలాగే వార్డు సభ్యులు బర్ల శ్వేతన్, శివచరణ్, కృష్ణవంశీ, గుండె దేవ, మడకం అనుష, లోకేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గణేష్ రెడ్డి, ఉపేందర్, శ్రీను, డి. శ్రీను, పోలమూరి రాజు, మాజీ సర్పంచ్ దొబ్బల వెంకటప్పయ్య, త్రిమూర్తులు, పాల్వంచ శ్రీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యానికి బానిసై వ్యక్తి మృతి

ప్రజాపక్షం/ బోనకల్ : ఖమ్మం జిల్లా బోనకల్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో మద్యానికి బానిసైన ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన గుడిదే రవి(45) అనే వ్యక్తి మద్యానికి అలవాటు పడిన కారణంగా ఆరోగ్యం క్షీణించి మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. రవి చాలా కాలంగా మద్యానికి బానిసై సరిగా ఆహారం తీసుకోకపోవడంతో ఆరోగ్యం దెబ్బతిన్నట్లు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుని భార్య వరలక్ష్మీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## శ్రీరక్ష హాస్పటల్ వారి ఆరోగ్యయాత్రను జయప్రదం చేయండి

ప్రజాపక్షం/ బోనకల్ : ఖమ్మం జిల్లా కేంద్రంలోని శ్రీ రక్షా హాస్పటల్ ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీ నుండి ఆరోగ్యయాత్రను ప్రారంభిస్తున్నట్లు హాస్పటల్ యజమాని డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు తెలిపారు. 14వ తేదీన ఉదయం 10గంటలకు బోనకల్ మండల కేంద్రంలో ప్రారంభమవుతుందని, మధ్యాహ్నం ముష్టికుంట్ల గ్రామంలో ఈ ఆరోగ్య యాత్రలో రోగులకు బిపి, షుగర్, కిడ్నీ, లివర్, గ్యాస్ట్రో సంబంధించిన వ్యాధులపై అవగాహన సదస్సునిర్వహించి రోగులకు ఉచిత పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందవేయటం జరుగుతుందని ఆత్మకూరి నాగేశ్వరరావు, యార్లగడ్డ శ్రీనివాసరావు, దొంతు రాధాకృష్ణ తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి గుగులోతు రమేష్, వార్డు సభ్యులు జరపల లావణ్య, ఎస్కే మీరా, మరీదు శేషు తదితరులు పాల్గొన్నారు.

# లొంగిపోయిన 108 మంది మావోయిస్టులు

ప్రజాపక్షం/భద్రాచలం : ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో 108 మావోయిస్టులు బుధవారం జగదల్‌పూర్‌లో పోలీసుల ఎదుట ఆయుధాలు అప్పగించి లొంగిపోయారు. మావోయిస్టు పార్టీ కి చెందిన అగ్రనాయకులు మొత్తం జనజీవన స్రవంతిలో కలిసిపోవడంతో అడవుల్లో ఉన్న ఆయా క్యాడర్లకు చెందిన పలువురు లొంగుబాట పట్టారు. జన జీవన స్రవంతిలో కలిసిన వారికి ఆ రాష్ట్ర ప్రభుత్వం రూ.3 కోట్ల 29 లక్షల నగదు రివార్డును అందించింది. లొంగిపోయిన వారిలో 44 మంది మహిళా మావోయిస్టులు కూడా ఉన్నారు.

# సేంద్రియ ఉత్పత్తుల అమ్మకాలకే అధిక ప్రాధాన్యత



ప్రజాపక్షం/భద్రాచలం : శ్రీరామనవమి నాటి కంటే ముందే ప్రారంభమయ్యే భద్రాద్రి గిరి మార్ట్‌లో సేంద్రీయ ఉత్పత్తుల అమ్మకాలు పెద్దమొత్తంలో సాగించేందుకే ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఐటిడిఏ ఏపిఓ జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు. బుధవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో గిరిమార్ట్ సేంద్రీయ ఉత్పత్తుల సేకరణ యూనిట్ అధికారులతో చేపట్టాల్సిన కార్యచరణ పై ఆయన ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా డేవిడ్ మాట్లాడుతూ రామ నవమి కంటే ముందుగానే అమ్మకాలు జరిపే నిత్యవసర సరుకులు, గృహ అవసరాలకు చెందిన అన్ని రకాల ఉత్పత్తులను సరసమైన ధరలకు అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేస్తున్నామన్నారు. స్వయం సహాయ సంఘాల మహిళల నుండి, చిన్నతరహా పరిశ్రమలు ద్వారా తయారవుతున్న నాణ్యమైన, మన్నికైన వివిధ తినుబండారాలు, తృణధాన్యాలు, కిరాణా సామాన్లతో పాటు పలు రకాల మిఠాయిలు, నూనెలు, జూట్ బ్యాగులు, వెదురు బుట్టలు, రాగి చెంబులు, పేపర్ ప్లేట్లు, అటవీ ఉత్పత్తులు ఇక్కడ లభిస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆదినారాయణ, జీసిసి డీఎం సమ్మయ్య, ఇఇ మధుకర్, అదయ్, వేణు, గన్య, లక్ష్మీ నారాయణ, ప్రభాకర్ రావు, రమేష్, హరికృష్ణ, అలివేలు మంగతాయారు.

# మయ్యా అలెక్స్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే పాయం



ప్రజాపక్షం/మణుగూరు: మణుగూరు మం దలం ఎంఆర్ఓ కార్యాలయం సమీపంలో నివసిస్తున్న మయ్యా శ్రీను (మాజీ రిపోర్టర్) కుమా రుడు మయ్య అలెక్స్ కొద్ది రోజుల క్రితం మరణించిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మయ్యా అలెక్స్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారికి ధైర్యం చెప్పారు. ఈ కష్ట సమయంలో కుటుంబానికి తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, సమితి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, ఐఎన్టీయూసీ రాష్ట్ర నాయకులు సామ శ్రీనివాస్ రెడ్డి, 14 టైర్ యూనియన్ అధ్యక్షులు దుగ్గంపూడి ఈశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ దొబ్బల వెంకటప్ప, గణేష్ రెడ్డి, పాతూరి వెంకన్న, పోలమూరి రాజు, డి. శ్రీనివాస్, ఎం. చారి, త్రిమూర్తులు, కటుకూరి శ్రీను, కోడి అశోక్, జి.వి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఒలింపియాడ్‌లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ



ప్రజాపక్షం/మణుగూరు: మణుగూరు మండలం గుట్ట మల్లారం ప్రాంతంలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ఒలింపియాడ్ ఐఎన్టిఎస్ఓ పరీక్షల్లో ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా విజేతలైన విద్యార్థులకు పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తన చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఒలింపియాడ్ సెకండ్ లెవెల్ జిల్లా గ్రాండ్ ప్రైజ్‌లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి డి. ఉజ్వల్ ధీరన్ ల్యాప్‌టాప్‌ను గెలుచుకోగా, 9వ తరగతి చదువుతున్న మహమ్మద్ ఆది ఫస్ట్ ప్రైజ్‌గా ట్యాబ్‌ను గెలుచుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని పోటీలలో ముందంజలో నిలిచి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అభినందించారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య ఏజీఎం జయప్రకాష్, ప్రిన్సిపల్ ఎమ్.డి. సాహిన్, వైస్ ప్రిన్సిపల్ మహమ్మద్ డీన్ , భాస్కర్ రెడ్డి, సి బ్యాచ్ ఇంచార్జ్ కొమరయ్య, కొరసా ఆనంద్, సమితి సింగారం ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాప్రతినిధుల శిక్షణను విజయవంతం చేయాలి

**- కలెక్టర్ అంకిత్**




**ప్రజాపక్షం/ఖమ్మం :** నూతనంగా ఎన్నికైన మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగం నేడు నిర్వహించే ఒక్క రోజు శిక్షణ కార్యక్రమాన్ని విజయంవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. బుధవారం తన ఛాంబర్ నుండి జిల్లాలోని అధికారులతో టెలీ కాన్ఫిరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను సమర్ధవంతంగా ప్రజలకు చేరవేడంలో ప్రజాప్రతినిధుల పాత్ర అత్యంత కీలకం అన్నారు. నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు సహా ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. అందు కోసమే ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా అమలు చేస్తున్న 10 ప్రధాన అంశాలు, వాటి ప్రాధాన్యతలు ప్రజాప్రతినిధులకు వివరించాలని తెలిపారు. శిక్షణా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. హాజర్యే ప్రజాప్రతినిధుల కోసం ప్రత్యేక రిజిష్ట్రేన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఐడి కార్డులు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**-జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్**



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** కాంగ్రెస్ ప్రభుత్వం వెలుగుమట్ల భూదాన్ భూముల బాధితులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుందని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్ బుధవారం తెలిపారు. ఇచ్చిన గడువుకు ముందే భూదాన్ బాధితులకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు లు న్యాయం చేశారన్నారు. అర్హులైన పేదలకు న్యాయం చేయడమే ప్రజాప్రభుత్వ లక్ష్యమన్నారు. దళారులను నమ్మి మోసపోయిన బాధితులకు న్యాయం చేసినట్లు తెలిపారు. 412 మంది కుటుంబాలకు చట్టబద్దత కల్పిస్తూ ఇండ్లు, ఇండ్ల స్థలాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు లకు కృతజ్ఞతలు తెలిపారు.

# మిత్రుడి కుటుంబానికి ఆర్థిక చేయూత

**బ్రెయిన్ స్ట్రోక్తో చికిత్స పొందిన కళ్యాణ్‌కు చేయూత**



**ప్రజాపక్షం/వైరాః** స్నేహం ఎంతో గొప్పది ఆ స్నేహం అందరిని ఒక దగ్గరకు చేర్చింది. వారి మిత్రుడు కొడుకు అనారోగ్యంతో బాధపడుతున్నాడని, బ్రెయిన్ స్ట్రోక్‌తో చికిత్స పొంది ఇంటికి వచ్చిన విషయాన్ని తెలుసుకొని ఆర్థిక చేయూతనందించి అండగా నిలిచారు. స్నేహితులు, వైరా మండలం గౌండ్లపాలెంకి చెందిన గుండ్ల కృష్ణయ్య కుమారుడు కళ్యాణ్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న గుండ్ల కృష్ణయ్య పదో తరగతి మిత్రులు, గౌడ సంఘం సభ్యులు ఆయనకు అండగా నిలిచారు. 60వేలను మిత్రుడు కొడుకు కళ్యాన్ త్వరగా కోల్కోవాలని, ఎలాంటి ఇబ్బంది కలగకూడదని స్నేహితుడు గుండ్ల కృష్ణయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా బొడ్డు రమకృష్ణ మాట్లాడుతూ మా మిత్రుడు కొడుకు అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని మాత మిత్రులందరికి తెలియపరిచాను. అందరు వెంటనే స్పందించి వారికి అండగా నిలవాలని ఎవరి చేతనైనంత వారు ఆర్థికంగా చేయూతని ఇచ్చారు అన్నారు. ఈ సందర్భంగా గుండ్ల కృష్ణయ్య ఆపదలో ఉన్న విషయాన్ని తెలుసుకొని నా మిత్రులు నాకు అండగా నిలవడం పట్ల వారికి ప్రత్యేక కృతజ్ఞలు తెలుపుతున్నానని అన్నారు. సహాయం అందించిన వారిలో ప్రతిమ, రమాదేవి, జ్యోతి, కవిత, ఉషారాణి, కిరణ్‌కుమార్, సైదా, వెంకటేష్, వీరభద్రం, రామకృష్ణ, రవికుమార్, నాగేశ్వరరావు, ఈశ్వరరావు తదితరులు ఉన్నారు.

# ఐపిఎల్ తరహా ఆలోచన బాగుంది : తెల్లం





**ప్రజాపక్షం/భద్రాచలం :** ఐపిఎల్ తరహాలో క్రీడాకారుల కోసం వేళం నిర్వహించి వినూత్న పద్ధతుల్లో క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయం అని ఎంఎల్ఏ డా.తెల్లం వెంకట్రావు అన్నారు. డా. పాల్‌రాజ్ ఇంజనీరింగ్ కాలేజీ క్రీడామైధానంలో గత నాలుగురోజులుగా జరుగుతున్న భద్రాద్రి యువ టి10 క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన బుధవారం వీక్షించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ ఐపిఎల్ తరహాలో భద్రాచలం వంటి మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో వేళం పాట ద్వారా క్రికెటర్లను కొనుగోలు చేసి పోటీలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. భద్రాచలం ప్రాంతంలో చిన్ననాటి నుండే ఎందరో క్రికెట్ క్రీడాకారులు తయారవుతున్నారని, రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని సత్తా చాటుతున్నారని అన్నారు. క్రీడలు శరీర దారుడ్యానికి, మానసికోల్లాసానికి దోహదపడతాయని చెప్పారు. ప్రశాంతమైన వాతావరణంలో ఆహ్లాదకరమైన పద్ధతుల్లో పోటీలు జరుపుకోవాలని సూచించారు. అనంతరం క్రీడాకారులందరికీ శుభా కాంక్షలు తెలిపారు. అనంతరం క్రికెట్ టోర్నీ నిర్వాహకులు ఎంఎల్ఏతో సహా పలువురిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నక్క ప్రసాద్, నవాబ్, మల్లెల లోకేష్, ప్రేమ్, నాగేశ్వరరావు తదితరులు హాజరయ్యారు.


# పాతాళానికి గంగమ్మ..!

**-ఎండిపోతున్న బోరు బావులు**
**-నేలచూపులు చూస్తున్న వరి పైర్లు**
**-ట్యాంకర్ల ద్వారా నీరందిస్తున్న కొంత మంది రైతులు**
**-పంటలకు నీటి లభ్యతపై అన్నదాతల్లో ఆందోళన.**





**ప్రజాపక్షం/కరకగూడెం :** పాతాళ గంగమ్మ రోజురోజుకూ అడుగంటుతున్నది. వేసవి ఎండలు మొదలైన తరుణంలో భూగర్భ జలాలు వేగంగా కిందకు వెళ్తున్నాయి. ఈ క్రమంలో పలు ప్రాంతాల్లో నీటి ఇక్కట్లు తలెత్తుతున్నాయి. చాలా చోట్ల వరి పైర్లు ప్రస్తుతం పొట్ట దశలో ఉన్నాయి. అయితే బోర్లు ఎండిపోతుండడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. పంటలను కాపాడుకునేందుకు అన్ని ప్రయత్నాలూ చేస్తున్నారు. పంటలకు నీరు పెడుతూ కొందరు ట్యాంకర్ల ద్వారా మరికొందరు కొత్తగా బోర్లు తవ్విస్తున్నారు.



**ఎండలు ముదురుతున్నాయి..**

**భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి...**

బోర్లు ఎండిపోతుండగా, పైర్లు నేలనూ పులు చూస్తున్నాయి. ఎండలు పూర్తి స్థాయిలో ముదరక ముందే పంట పంటలు నెర్రెలు బారుతుంటే, రైతుల కంట కనీళ్లు ఉప్పొంగుతున్నాయి. ఏపుగా ఎదిగిన వరి పైరును కాపాడుకునేందుకు అన్నదాత లకు ట్యాంకర్లే దిక్కయ్యాయి. ఎండాకాలం ఆరంభానికి ముందే పలు చోట్ల ఈ పరిస్థితులు తలెత్తడంతో పంటలు చేతికందుతాయా? అన్న భయాలు అన్నదాతలను వెంటాడుతున్నాయి. డబ్బులు ధారపోస్తూ. ఎలాగోలా యాసంగి పంటలు గట్టెక్కుతాయనుకున్న తరుణంలో భూగర్భ జలాలు పాతాళానికి చేరడం రైతాంగాన్ని కలవరపెడుతున్నది. ప్రస్తుతం వరి పొట్ట దశకు చేర కున్న కీలక సమయంలో భూగర్భ జలాలు అడుగండటం అన్నదాతలను ఆందోళనకు గురి చేస్తున్నది. ఇప్ప టికీ చాలాచోట్ల బోర్లు ఎత్తిపోయాయి. కండ్ల ముందే పైర్లు నేల చూపులు చూస్తుండడంతో దిక్కుతోచని స్థితిలో రైతులు తల్లడిల్లుతున్నారు. మరో నెల రోజుల్లో పంట కోతకు వచ్చే దశలో ఏర్పడిన నీటి ఎద్దడిని చూసి అన్నదాతలు అందోళన చెందుతున్నారు. ఈ క్రమంలో పంటలు కాపాడుకునేందుకు భారీగా ఖర్చు చేస్తున్నారు. కొందరు రైతులు ట్యాంకర్ల ద్వారా తడులు అందిస్తున్నారు. మరికొందరేమో రూ. లక్షలు వెచ్చిస్తూ కొత్త బోర్లు తవ్విస్తున్నారు. నీరు ఎండిపోగా మరో బోరు వేశా.. పాలంలో బోరు వట్టిపోయింది. పొలం పొట్ట దశకు వచ్చింది. నీరు అందడం లేదు. గత్యంతరం లేక మరో బోరు వేయించాల్సి వచ్చింది. ఈ సీజను ఎలా గట్టెక్కు తుందో ఏమో, ఎండలు చూస్తే విపరీతంగా ఉన్నాయి. భూగర్భ జలాల పరిస్థితి కూడా బాగోలేదు.

**పులుసు బొంత ప్రాజెక్ట్ వస్తే**

**ఈ కష్టాలు ఉండేవి కాదు :**

**కొమరం సాంబయ్య, రైతు**




పులుసు బొంత ప్రాజెక్టు పథకం పూర్తయితే నీళ్లకు ఇబ్బంది ఉండేది కాదు. పొలం వద్దే నీళ్లు వచ్చేవి. రైతులు కష్టాలు గట్టెక్కేవి. కానీ ప్రస్తుతం ప్రతి ఏటా యాసంగి వచ్చిందంటే చాలు నీళ్ల కోసం పెద్ద గండమే. నీళ్ల కష్టాలు ఎప్పుడు తీరతాయో ఏమో.

**రైతుల కష్టాలు**

**ఎప్పుడు తీరుతాయో :**

**బట్ట బిక్షపతి, యువరైతు.**



రైతుల కష్టాలను గతంలోనే గమనించిన ఎమ్మెల్యే లు నీటి ఇబ్బందులను శాశ్వతంగా తొలగించేలా ప్రణాళిక రూపొందించాలి. ఇందు కోసం బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్య మంత్రి కేసీఆర్‌ను ఒప్పించి సర్వేలు చేశారు. పథకాన్ని మండలం వరకూ విస్తరించేలా చర్యలు తీసుకున్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో ప్రతి ఎకరాకు పైప్‌లైన్ ద్వారా నీరందించేలా ప్రణాళిక ఖరారు చెయ్యలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం, ఎమ్మెల్యేలు, మంత్రులు ఈ పులుసుబంత ప్రాజెక్టుని పూర్తి చేసి రైతుల కష్టాలు తీర్చాలని రైతులు కోరుకుంటున్నారు.